# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది: 25.08.2019 (ఆదివారం ఉదయం) వరకు

<u>బులెటిన్ నెం . XXX /67/2019</u> <u>తేది: 20.08.2019</u>

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 26-35 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 30-37 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-27 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- రాబోవు ఐదు రోజులలో వర్షపాత సూచనలున్నందున వర్షాలు కురిసిన తరువాత వర్షాధార పంటలలో పైపాటు ఎరువులను వేసుకోవాలి.

**వరి**

- వరి నారుమళ్ళలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 200 చ.మీ. నారుమడికి (5 సెంట్లకు) ఒక కిలో చొప్పున నారు పీకే వారం రోజుల ముందు చల్లుకోవాలి.
- దోమపోటు ఉధృతి తగ్గించుటకు ప్రతి రెండు మీటర్లకు 20 సెం.మీ. కాలిబాటను వదులుకొని తూర్పు పడమర దిశలలో వరసలను ఉండే విధంగా వరినాట్లు వేసుకోవాలి.

**ప్రత్తి**

- ప్రస్తత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, మోనోక్రోటోఫాస్ మందును మరియు నీటిని 1:4 నిష్పత్తిలో కలిపి లేత కాండంపై మెత్తని బ్రష్ తో విత్తిన 30 రోజుల పైరుకు పూయవలెను.
- అధిక వర్షాల నుండి పంట కోలుకొని త్వరగా అభివృధి చెందుటకు 10 గ్రా. పొటాషియం నైట్రేట్ లేదా 20 గ్రా. యూరియా లేదా 10 గ్రా. నీటిలో కరిగే ఎరువులైన 19-19-19 ను లీటరు నీటిలో కలిపి పంటపై వారం రోజుల వ్యవధిలో మూడుసార్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో పొగాకు లద్దె పురుగు ఆశించుటకు అనుకూలం. పురుగు గమనించినచో నివారణకు, 1.5 గ్రా. థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మొక్కజొన్న

- మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లుగా గమనించడమైనది. నివారణకు,
  - విషపు ఎర తయారు చేసుకోవడానికి గాను 10 కిలోల వరి తవుడులో 2 కిలోల బెల్లంను కలిపి 2-3 లీ నీటిని చేర్చి సుమారు 24 గంటల పాటు పులియనిచ్చి మరుసటిరోజు 100 గ్రా. థైడికార్బ్ ను కలుపుకొని ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేసుకోవాలి.
  - ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా క్లోరాన్‌ట్రినిలిప్రోల్ 0.4 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

కూరగాయలు

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 25.08.2019 (Till Sunday morning)**

**BulletinNo.XXX/67/2019** **Dt:20.08.2019**

During last three days light to moderate rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 26-35$^0$C and 22-27$^0$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains may occur at many places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 30-37$^{\circ}$C and 22-27$^{\circ}$C respectively.

**WEATHER BASED AGRO-ADVISORIES**

- In view of rainfall forecast for the next five days take up top dressing of fertilizers in rainfed crops only after receipt of rainfall

**Rice**

- Apply Carbofuran 3G @ 1 kg/200 sq.m. (5 cents) to rice nurseries one week before pulling nursery.
- Take up transplanting of rice in East-West direction with 20 cm alleyways at 2 m interval to minimize the incidence of BPH during the crop season.

**Cotton**

- To prevent sucking pests in cotton, apply Monocrotophos and water in 1:4 ratio with a soft brush on tender part of the stem for 30 days old crop.
- To rejuvenate the cotton crop apply $KNO_3$ @ 10 g or Urea @ 20g or specialty fertilizer 19-19-19 @ 10 g per litre of water as foliar spray.
- Prevailing weather conditions are congenial for the incidence of *Spodoptera* in Cotton. If noticed control it by spraying Thiodicarb @ 1.5 g per litre of water.

**Maize**

- Incidence of Fall army worm (*Spodoptera Frugiperda)* is noticed in Maize crop. To control,
  - Poison baiting with Thiodicarb (mix 10kg rice bran + 2 kg jiggery + 2-3 liters of water; keep the mixture for 24 hours to ferment and add 100 g Thiodicarb just half an hour before the application in the field). The bait application should be done into the whorl of the plant.
  - Spray Emamectin benzoate @ 0.4 g or Chlorantriniliprole @ 0.4 ml per liter of water into the whorl of the plant.

**Vegetables**

- If the incidence of sucking pests is noticed. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC), PJTSAU,**
**Rajendranagar, Hyd-30.**